కా. (ఐతాల్) సురేష్ తన స్వగ్రామంలోనే 5వ తరగతి వరకు చదువుకున్నాడు. ప్రపంచీకరణ ప్రభావం వలన విద్యను మార్కెట్లో కొనుక్కునే పరిస్థితి రావడంతో మధ్యలోనే చదువును మధ్యలోనే ఆపివేశాడు. సురేష్ 2012 నుండి మిలీషియాలో క్రియాశీలంగా పనిచేస్తూ పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను (పోస్టర్లు, బ్యానర్లు, చికాకు చర్యలు) ఎంతో నిబద్ధతతో, చాకచక్యంగా నిర్వహించేవాడు. ఒక పక్క రాజ్యం ఆదివాసులపై యుద్ధం చేస్తూనే మరోపక్క అభివృద్ధి అనే మంత్రదండంతో రోడ్లు, సెల్‌టవర్ల నిర్మాణాలు చేపడుతూ ఉంటే సురేష్ రాజ్య దమననీతిని అర్థం చేసుకుని రోడ్లను ధ్వంసం చేయడం, సెల్‌టవర్లను పేల్చడం వంటివి చేస్తూ శత్రువుకు సవాల్ విసిరాడు.



కా. సురేష్ 2015లో పార్టీలో పూర్తికాలం కార్యకర్తగా భర్తీ అయ్యాడు. దళం దైనందిన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ చొరవగా పని చేసేవాడు. ఎంత భారమైనా, దూరమైనా పని అయినా చెదరని చిరునవ్వుతో చేసేవాడు. దళంలో డాక్టరుగా బాధ్యతలు నిర్వహించాడు. ప్రతి పనిలో తన చొరవతో ముందుండి దళానికి ముఖ్యమైన కామ్రేడ్‌గా ఎదిగాడు.

తన ఏరియా దండకారణ్యానికి, తెలంగాణకు మధ్య ప్రాంతం కావడంతో వర్గ రాజకీయాలకు, సాయుధ పోరాటానికి పుట్టినిల్లు లాంటిది కావడంతో ఆదినుండి సురేష్‌లో వర్గకసి పెరుగుతూ, వర్గ చైతన్యాన్ని పెంచుకున్నాడు. దానిలో భాగంగానే మిలీషియాలో ఉండగానే టెట్టం వద్ద పోలీసులపై చేసిన దాడిలో పాల్గొని తన వంతు కర్తవ్యాన్ని నిర్వహించాడు. 2015లో బొట్టెం వద్ద జరిగిన శత్రుదాడిలో ఫైరింగ్ చేస్తూ తన తోటి కామ్రేడ్స్‌ను రిట్రీట్ చెయ్యడంలో ముఖ్యపాత్ర పోషించాడు. దళంలోనే ఉంటూ జన మిలీషియా కమాండర్‌గా ఉంటానని ప్రతిపాదన చేయగా తను మిలిటరీ చర్యలలో ధైర్యంగా, చొరవగా, సృజనాత్మకంగా వ్యవహరిస్తూ ఉండేవాడు కావడంతో 2017లో యాక్షన్ టీం సభ్యుడిగా పార్టీ నియమించడం జరిగింది.

యాక్షన్ టీం, దళం సంయుక్తంగా శబరి ఏరియాలో ఏడురాళ్లపల్లి వద్ద పోలీసులపై అంబూష్ చేశారు. పేగువద్ద బూబీట్రాప్ పెట్టడం వలన ఒక పోలీసు గాయపడ్డాడు. పేగ వద్ద అమర్చిన కుక్కర్ బాంబు పేల్చడం వలన ఒక పోలీసు గాయపడ్డాడు. నర్సంపేటలోని ముఖ్యమైన ఇన్‌ఫార్మర్ పుల్లారావును అతని సహచరులను అంతం చేయడంలో సురేష్ కీలక పాత్ర పోషించాడు. రాజ్యహింసకు వ్యతిరేకంగా సీ.ఆర్.బీ. ఇచ్చిన బంద్ పిలుపులో భాగంగా బొడ్డుగూడెం సమీపంలో

కా. అనిల్ ఆశయ సాధనకై చివరి వరకు పోరాడుదాం. కా. అనిల్ విప్లవ స్ఫూర్తిని, అంకితభావంతో ప్రజల కోసం పని చేయడాన్ని అలవర్చుకుందాం.

**వీరయోధుడు**

–అరుణ్

కొండ కోనల నడుమ

కోనేవాయిలో ఉదయించిన రవి (సూర్యుడు)

కోయ గూడెంలో అలుముకున్న

చీకట్లను చీల్చ వెలుగురేకలై

వెలిగినవాడై

జల్ జంగల్ జమీన్‌కై

జంగ్లాతోళ్లతో జగడానికై

జనాన్ని ఏకం చేసినవాడు

రైతు కూలీ సంఘం పెట్టి

సంఘ నాయకుడివై

సర్కారుకు వ్యతిరేకంగా

సమరం చేస్తే

ద్రోహి ఇచ్చిన సమాచారంతో

శత్రు చేతికి చిక్కితే

శత్రువు చిత్రహింసలు పెట్టి

చెరసాలలో వేస్తే

మావోయిస్టు డైనమెట్ అయి

పీడిత ప్రజల విముక్తి దారులై

జీవితమే ఒక పోరాటమై

ఆ పోరాటమే బ్రతుకుదెరువు బాటలై

చిత్రహింసలు, చెరసాలలై, పోరాటపు దారులై

ఆవిరిని ఊపిరిగా పీల్చినట్లు

ఉప్పెనలా విప్లవాల అలలపై

ఉద్యమానికి ఊపిరిచ్చిన వేళ

యుద్ధ సమయంలో మబ్బులు కమ్మినవేళ

మబ్బు చాటు చందమామ తల్లి ఒడిలో

తలవాల్చిన రోజు

త్యాగం ఒక ఆయుధమై

జనతన సర్కార్లకు రక్షణ అయ్యింది.

బంగారు తెలంగాణాంటా -

బంగారు పూత మాటలతో

అరచేతిలో వైకుంఠం చూపిస్తూ

పాత గడులను భార్లా తెరుస్తూ

బడుగుల తెలంగాణ కాదు

ప్రజలకు అంకితం చేశారు

మీ త్యాగం రేపటి సమాజాన్ని నిర్మిస్తుంది

ప్రజలు మీ జ్ఞాపకాలను వారి గుండెల్లో

దాచుకున్నారు రేపటి చరిత్రకై

విశాల దృక్పథం గల వారు

అనుకున్న లక్ష్య అమలుకై

నిరంతరం శ్రమించే తత్వం మీది

ఏ ప్రత్యేకతలు కోరుకోని సైనికులు మీరు

ఆదర్శవీరులు

యువతరానికి ఊపిరిగా

నవతరానికి నాందిగా

కదిలి, కవాతులై కలిసివస్తారు

కదనరంగంలో చూస్తాం

ఎర్రజెండా ఎదురు సాక్షిగా నిలిచింది

అమరవీరుల రక్తసాక్షిగా ఆయుధాన్ని బిగపట్టి

అడుగడుగునా అమరవీరుల అమరత్వాన్ని ఎత్తిపట్టి

అహర్నిశలు శ్రమచేస్తే

అంతిమ విజయం మనదే

అని నినదించిన మీరు

